

RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక

TELANGANA RISING GLOBAL SUMMIT

నల్లగొండ | epaper.news war.com | శనివారం 18, ఏప్రిల్ 2026 | సంపుటి :16 సంచిక :28 | ఎడిటర్: నటవా కృష్ణారావు | పేజీలు : 4 , వెల.2.00




## ఇది మహిళా బిల్లు కాదు, 2023లోనే బిల్లును ఆమోదించాం: రాహుల్

2 లో..

ఇది మహిళా బిల్లు కాదని, 2023లోనే బిల్లును పార్లమెంటులో ఆమోదించడం జరిగిందని రాహుల్ గాంధీ  అన్నారు. ఎన్నికల మ్యాప్‌ను మార్చే ప్రయత్నాలు బీజేపీ చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగం కంటే మను వాదం అమలుకు ప్రయత్నిస్తోం దన్నారు. మహిళా రిజర్వేషన్, డీలిమిటిషన్‌పై లోక్‌సభలో జరుగుతున్న చర్చలో రాహుల్ గాంధీ శుక్రవారంనాడు పాల్గొంటూ, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల ప్రాతినిధ్యం కొల్లకొడుతున్నారని,  జరుగుతోందని విమర్శలు గుప్పించారు.

# మీ మనసాక్షి చెప్పిందే వినండి..

## మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వండి: మోదీ



ఇంటర్నెట్ డెస్క్:

**మహిళా సాధికారత దిశగా కేంద్రం మరో కీలక ముందడుగేసింది. ఈ మేరకు పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వాలని ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. పార్లమెంట్ సభ్యులంతా తమ మనస్సాక్షికి అనుగుణంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో గొప్ప అవకాశమని ఆయన కొనియాడారు.**

మహిళలకు తగిన హక్కులను కల్పించడంలో అందరం సమష్టిగా చరిత్ర సృష్టించాలన్నారు. ఏకాభిప్రాయంతో ఈ సవరణను ఆమోదించాలని, దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఎక్స్ వేదికగా ప్రధాని కోరారు.   'నేను ఎంపీలందరినీ కోరేది ఒక్కటే.. మీ ఇంట్లోని తల్లిని, సోదరిని, కుమార్తెను, భార్యను గుర్తుంచుకుని.. మీ మనస్సాక్షి చెప్పిందే వినండి. దేశ మహిళలకు సాధికారత కల్పించడం అనేది ఒక గొప్ప అవకాశం. వారికి కొత్త అవకాశాలను దూరం చేయకండి. ఈ సవరణ ఏకాభిప్రాయంతో ఆమోదం పొందితే.. దేశంలో మహిళా శక్తి మరింత బలోపేతమవుతుంది. ఫలితంగా.. దేశ ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. రండి.. ఈ రోజు మనమందరం కలిసి చరిత్ర సృష్టిద్దాం' అని మోదీ పిలుపునిచ్చారు.



## డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం: ఎంపీ శశిథరూర్

పార్లమెంట్‌లో లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై చర్చ తీవ్రరూపం దాల్చింది. జనాభా ఆధారంగా సీట్ల సంఖ్యను పెంచాలనే ఉద్దేశ్యంతో, కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ ప్రక్రియకు సంబంధించి చొరవ తీసుకుంటోంది.

2



2

## డీలిమిటేషన్‌తో సౌత్ వాయిస్ తగ్గుతుంది

డీలిమిటేషన్‌పై కేంద్రం వైఖరి కరెక్ట్ కాదని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు(   వ్యాఖ్యానించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. సీట్లు పెరిగితే ప్రస్తుతం నార్త్ రాష్ట్రాలకు – సౌత్ రాష్ట్రాలకు ఉన్న గ్యాప్ డబుల్ అవుతుందని చెప్పారు.

## లోక్‌సభలో వీగిపోయిన 131వ రాజ్యంగ సవరణ బిల్లు

న్యూఢిలీ

కేంద్రంలోని ఎన్డిఎ సర్కార్‌కి షాక్ తగిలింది. సర్కార్ ప్రవేశపెట్టిన 131వ రాజ్యంగ సవరణ బిల్లు కూడా మెజారిటీ సాధించలేకపోయింది. కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లుపై లోక్‌సభలో ఓటింగ్ జరిగింది. అయితే ఎన్డిఎ మూడింట రెండొంతుల మెజారిటీ సాధించలేకపోయింది. మొత్తం 489 మంది సభ్యులు ఈ ఓటింగ్‌లో పాల్గొన్నారు. బిల్లు ఆమోదానికి 326 కావాల్సి ఉంది. అయితే బిల్లుకు అనుకూలంగా 278 ఓట్లు, వ్యతిరేకంగా 211 ఓవర్లు వచ్చాయి. దీంతో బిల్లు వీగిపోయింది. 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై 528 సభ్యులు ఓటు వేశారు. ఈ బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు వచ్చాయి. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయినట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. రాజ్యంగ సవరణ బిల్లు వీగిపోయినందున మిగితా రెండు బిల్లులను కేంద్రం వెనక్కి తీసుకుంది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. అనంతరం లోక్‌సభ వాయిదా పడింది.



## శాశ్వతంగా అధికారంలో ఉండాలని బీజేపీ కుట్ర: ప్రొ కోదండరాం

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.కోదండ రాం తెలిపారు. ఎంతో మంది ప్రాణ త్యాగం చేస్తే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని గుర్తు చేశారు. తెలంగాణ ఆకాంక్షలను బీజేపీ సీనియర్ నేతలు సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ అర్థం చేసుకున్నారని చెప్పారు. తేజస్వీ సూర్యని బీజేపీ నేతలు వెనకేసుకు రావడం బాధాకరమని పేర్కొన్నారు. రాజ్యాంగ బద్ధంగానే తెలంగాణ ఏర్పాటైందని చెప్పారు.

వార్త 2లో



## తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వ్యక్తి రేవంత్ రెడ్డి: కేంద్ర మంత్రి బండి సంజయ్

తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాటలను కాంగ్రెస్ నేతలు తప్పుబడుతున్నారంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. రాష్ట విభజన సమయంలో కాంగ్రెస్ తప్పిదాలతో పలువురు యువకులు ఆత్మబలి దానాలు చేసుకున్నారని ఎంపీ తేజస్వి సూర్య చెప్పారని తెలిపారు.

వార్త 2లో





2

## ఉప్పల్ మెట్రో స్టేషన్‌లో బాంబు కలకలం.. భయాందోళనలో ప్రయాణికులు..

## మూడేళ్లుగా దేశంలో జనగణన ప్రక్రియ ఎందుకు చేపట్టలేదు: డింపుల్ యాదవ్

ఢిల్లీ:

సర్వ సమ్మతితోనే మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందిందని లోక్ సభ సభ్యురాలు డింపుల్ యాదవ్ తెలిపారు. నిజంగా కేంద్రం మహిళల సశక్తికరణ చేయాలని భావిస్తోందా? అని ప్రశ్నించారు. శుక్రవారం లోక్ సభలోత్రీ మహిళా రిజర్వేషన్ల కీలక బిల్లుపై చర్చజరిగింది. ఈ సందర్భంగా డింపుల్ యాదవ్ మాట్లాడారు. 2023 లో బిల్లు ఆమోదం వేళ జనగణన చేపతామని చెప్పారని, జనగణన చేపట్టాలని సమాజ్ వ్యాదీ పార్టీ చెబుతూ వస్తోందని డింపుల్ యాదవ్ తెలియ జేశారు. మూడేళ్లుగా దేశంలో జనగణన ప్రక్రియ ఎందుకు చేపట్టలేదని సభను ప్రశ్నించారు. జన గణన, డీలిమిటేషన్ తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తామంటున్నారని అన్నారు. 2024లో ఎన్డిఎ సర్కారు ఏర్పడిన తర్వాత ఎందుకు జనగణన చేపట్టలేదని, జనగణన గురించి ప్రశ్నిస్తే ప్రస్తుతం ఇళ్ల గణన జరుగుతుందని చెప్పారని అన్నారు. మహిళా రిజర్వేషన్ల అమలు 2029 వరకు ఆలస్యమయ్యేవి కావని డింపుల్ యాదవ్ పేర్కొన్నారు.



# డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం: ఎంపీ శశిథరూర్

ఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి



పార్లమెంట్‌లో లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై చర్చ తీవ్రరూపం దాల్చింది. జనాభా ఆధారంగా సీట్ల సంఖ్యను పెంచాలనే ఉద్దేశ్యంతో, కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ ప్రక్రియకు సంబంధించి చొరవ తీసుకుంటోంది. అయితే డీలిమిటేషన్ బిల్లును ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. ఇవాళ(శుక్రవారం) రెండో రోజు కూడా డీలిమిటేషన్ బిల్లుపై చర్చ జరుగుతోంది. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. దక్షిణాది రాష్ట్రాలు నష్టం జరగదని ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతున్నారని, వారి మాటలకు విరుద్ధంగా డీలిమిటేషన్ బిల్లు రూపొందించారని ఆయన విమర్శించారు. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలు రాజకీయంగా మరింత నష్టపోతాయని శశిథరూర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకురావడం మంచిదేనని, అయితే దీని అమలకు 2011 జనాభా లెక్కలకు, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు ముడిపెట్టడారని ఆయన విమర్శించారు. ఇవాళ లోక్‌సభలో జరుగుతోన్న డీలిమిటేషన్‌పై చర్చలో ప్రతిపక్షాల తరఫున శశిథరూర్ మాట్లాడుతున్నారు. మరోవైపు లోక్ సభలో ఈ మూడు బిల్లుల ఓటింగ్ ఉత్కంఠ రేపుతోంది. ఇవాళ సాయంత్రం 4 గంటలకు స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ చేపట్టనున్నారు. విపక్షాల్లోని పలు పార్టీలతో ఎన్డీయే నేతలు మంతనాలు చేస్తున్నారు. మరోవైపు ఓటింగ్ వేళ ఇండియా కూటమి వ్యూహరచన చేపట్టింది. ఇండియా కూటమికి భేటీకి ఆర్జేడీ హాజరుకావడంతో రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. ఒక్కొక సభ్యుడు ఉన్న పార్టీలను కూడా ఈ కూటమి సంప్రదిస్తోంది.

## ఇది మహిళా బిల్లు కాదు, 2023లోనే బిల్లును ఆమోదించాం: రాహుల్

న్యూఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

ఇది మహిళా బిల్లు కాదని, 2023లోనే బిల్లును పార్లమెంటులో ఆమోదించడం జరిగిందని రాహుల్ గాంధీ అన్నారు. ఎన్నికల మ్యాప్‌ను మార్చే ప్రయత్నాలు బీజేపీ చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగం కంటే మను వాదం అమలుకు ప్రయత్నిస్తోందన్నారు. మహిళా రిజర్వేషన్, డీలిమిటిషన్‌పై లోక్‌సభలో జరుగుతున్న చర్చలో రాహుల్ గాంధీ శుక్రవారంనాడు పాల్గొంటూ, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల ప్రాతినిధ్యం కొల్లకొడుతున్నారని, అధికారంలో దళిత హిందువులకు షేర్ లేకుండా చేసే ప్రయత్నం జరుగుతోందని విమర్శలు గుప్పించారు. డీలిమిటేషన్‌పై దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలు భయపడాల్సిన పని లేదని, ప్రభుత్వం వారి హక్కులను లాక్కునేందుకు తాము అనుమతించమని అన్నారు. ఓబీసీలను దూరంగా ఉంచి, వారి హక్కులను కొల్లగొట్టేందుకే కులగణను బైపాస్ చేసే ప్రయత్నం బీజేపీ చేస్తోందని తప్పుపట్టారు. మహిళా బిల్లు ముసుగులో ఎలక్టోరల్ మ్యాప్‌ను మార్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని రాహుల్ ఆరోపించారు. సమాజంలో దళితులు, ఓబీసీలు, వారి మహిళల పట్ల ఎలా వ్యవహరిస్తున్నారనేది అందరికీ తెలుసునని అన్నారు. తల్లులుగా, చెల్లెళ్లుగా సమాజంలో మహిళలది కీలక పాత్ర అని రాహుల్ కొనియాడారు. తన నానమ్మ ఇందిర వల్లే ధైర్యం, ఆత్మవిశ్వాసం తనలో పెరిగాయని, నిజం గురించి మాట్లాడేందుకు తాను ఎప్పుడూ భయపడనని చెప్పారు. తన సోదరి ప్రియాంక గాంధీ సహా సభలో చాలా మంది మహిళల గురించి గొప్పగా మాట్లాడారని అన్నారు. మహిళలకు దేశ ఛోదక శక్తి అని ప్రధాని చెప్పడాన్ని ప్రస్తావిస్తూ.. తమ ఇద్దరికీ ఎలాంటి 'వైఫ్ ఇష్యూస్' లేవని చమత్కరించారు.

## డీలిమిటేషన్‌తో సౌత్ వాయిస్ తగ్గుతుంది

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

డీలిమిటేషన్‌పై కేంద్రం వైఖరి కరెక్ట్ కాదని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు( వ్యాఖ్యానించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. సీట్లు పెరిగితే ప్రస్తుతం నార్త్ రాష్ట్రాలకు – సౌత్ రాష్ట్రాలకు ఉన్న గ్యాప్ డబుల్ అవుతుందని చెప్పారు. సీట్ల పెంపుపై కమిషన్ వేయాలని.. అన్ని రాష్ట్రాల అభిప్రాయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌పై అఖిలపక్షం పెట్టాలన్నారు. దేశ భక్తితో కూడిన వైఖరి కాదని... దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర ఇది అంటూ మండిపడ్డారు. నార్త్ రాష్ట్రాల బలంతో శాశ్వతంగా కుర్చీలో కూర్చునే కుట్ర ప్రధాని మోదీ చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ చేసే డీలిమిటేషన్ వల్ల సౌత్ రాష్ట్రాలకు 66 సీట్లు పెరిగితే – నార్త్ రాష్ట్రాలకు 190 సీట్లు దాటుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. 50 శాతం ప్రకారం సీట్ల పెంపు చేస్తే భవిషత్తులో దక్షిణ రాష్ట్రాల అవసరం లేకుండా పోతుందన్నారు. 1970లో ఇందిరా గాంధీ – వాజ్‌పేయి హయాంలో ప్రయత్నం చేసి గొడవ వద్దని వదిలేశారని గుర్తుచేశారు. బీజేపీ చేసే డీలిమిటేషన్ వల్ల సౌత్ రాష్ట్రాలు ప్రత్యేక దేశం కావాలని డిమాండ్ చేసే పరిస్థితి ఉంటుందన్నారు. ఇదే పద్ధతి ఉంటే సౌత్ రాష్ట్రాలు కేవలం ఓట్లు వేయడానికి మాత్రమే అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి జీడీపీ అని లెక్కలు వేస్తున్నారని.. అలా వేసినా అక్కడే లాభం జరిగే అవకాశం ఉంటుందని సాంబశివరావు పేర్కొన్నారు. దక్షిణ రాష్ట్రాల వాయిస్ ఇప్పుడు తక్కువగా ఉందని.. సీట్లు పెరిగితే పూర్తిగా తగ్గుతుందన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు మౌనంగా ఉన్నారని... భవిష్యత్తులో సౌత్ రాష్ట్రాలతో కలిసి రావాల్సిందే అని అన్నారు. 2026 జనాభా లెక్కల తర్వాత సీట్ల పెంపు చేస్తామన్న కేంద్రం ఇప్పుడే ఎందుకు హరీబరీ చేస్తోందని ప్రశ్నించారు. మహిళల ఓటు బ్యాంకు కోసం మోదీ కుట్ర చేస్తున్నారని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై మా ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదు: మంత్రి ఉత్తమ్

ఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డికి, తమ ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఈరోజు (శుక్రవారం) ఢిల్లీ వేదికగా మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్‌తో కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులు, పునరుద్ధరణపై చర్చించామని తెలిపారు. గోదావరి వరదలు వచ్చేలోగా సాయిల్ టెస్టింగ్, డిజైన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంపై కేసీఆర్ హయాంలో చేసిన పొరపాటు తెలంగాణ ప్రజలకు తెలుసునని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరాన్ని నిర్మించారని, అది కూలిపోయిందని అన్నారు. కాళేశ్వరంపై దాదాపు రూ.97 వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి ఆ ప్రాజెక్టు నిర్మించారని తెలిపారు. కాళేశ్వరంపై ప్రతి ఏడాది రూ.10వేల కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు. ప్రజాధనం ఉపయోగించడంతోనే దాన్ని ఎలా రిపేర్ చేయాలో ఆలోచించి ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అన్నీ విషయాలు గమనిస్తున్నారని అన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ డ్యామేజ్ సాయిల్ టెస్ట్, డిజైన్ల ఖర్చులను కాంట్రాక్ట్ సంస్థలే భరిస్తాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ఉప్పల్ మెట్రో స్టేషన్‌లో బాంబు కలకలం.. భయాందోళనలో ప్రయాణికులు..

హైదరాబాద్,

హైదరాబాద్ నగరంలోని అత్యంత రద్దీగా ఉండే మెట్రో స్టేషన్లలో ఒకటైన ఉప్పల్ మెట్రో స్టేషన్‌కు ఈరోజు(శుక్రవారం) బాంబు బెదిరింపు వచ్చింది. ఈ ఘటన భాగ్యనగరంలో తీవ్ర కలకలం సృష్టించింది. గుర్తు తెలియని వ్యక్తి నుంచి వచ్చిన బెదిరింపు కాల్‌తో పోలీసులు, మెట్రో అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. ఈ విషయం తెలిసి ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

ఏం జరిగిందంటే..?

సాధారణంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ఉప్పల్ మెట్రో స్టేషన్ వేలాది మంది ప్రయాణికులతో కిటకిటలాడుతుంటుంది. ఈ క్రమంలోనే పోలీసు కంట్రోల్ రూంకు ఓ అజ్ఞాత వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. ఉప్పల్ మెట్రో స్టేషన్ ఆవరణలో బాంబు పెట్టామని, అది కాసేపట్లో పేలిపోతుందని ఆగంతకుడు బెదిరించాడు. దీంతో ఏమాత్రం ఆలస్యం చేయకుండా మెట్రో సెక్యూరిటీ విభాగం ఉప్పల్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రంగంలోకి దిగిన ప్రత్యేక బలగాలు స్టేషన్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నాయి.

రంగంలోకి బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్..

బెదిరింపు కాల్ వచ్చిన వెంటనే బాంబు డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ స్టేషన్‌కు చేరుకున్నాయి. స్టేషన్ లోపల ఉన్న డస్ట్ బిన్లు, పార్కింగ్ ఏరియా, టికెట్ కౌంటర్ల వద్ద నిశితంగా తనిఖీలు చేపట్టారు. భద్రతా కారణాల దృష్ట్యా, స్టేషన్లో ఉన్న ప్రయాణికులను వెంటనే బయటకు పంపించివేశారు. కాసేపు మెట్రో రైళ్ల రాకపోకలను కూడా నిలిపివేసినట్లు సమాచారం. అనుమానాస్పద బ్యాగులు లేదా వస్తువుల కోసం ప్రతి అంగుళాన్ని పోలీసులు తనిఖీ చేశారు.

## శాశ్వతంగా అధికారంలో ఉండాలని బీజేపీ కుట్ర: ప్రొ కోదండరాం

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.కోదండ రాం తెలిపారు. ఎంతో మంది ప్రాణ త్యాగం చేస్తే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని గుర్తు చేశారు. తెలంగాణ ఆకాంక్షలను బీజేపీ సీనియర్ నేతలు సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ అర్థం చేసుకున్నారని చెప్పారు. తేజస్వీ సూర్యని బీజేపీ నేతలు వెనకేసుకు రావడం బాధాకరమని పేర్కొన్నారు. రాజ్యాంగ బద్ధంగానే తెలంగాణ ఏర్పాటైందని చెప్పారు. పదే పదే తెలంగాణను కించ పరచడం పద్ధతి కాదంటూ బీజేపీ నేతలకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో ప్రొ. కోదండ రాం విలేకర్లతో మాట్లాడుతూ.. ఏ మాత్రం సందర్భం లేకుండా తెలంగాణ ఏర్పాటుపై తప్పుడు ఆరోపణలు చేశారంటూ తేజస్వీ సూర్యపై మండిపడ్డారు. రాజ్యాంగంలోని ఆర్టికల్–3 ప్రకారం రాష్ట్రాల కూర్పు జరుగుతుందని వివరించారు. ఏ మాత్రం అవగాహన లేకుండా బ్రిటిష్ కాలం నాటి పరిస్థితులకు తెలంగాణ ఏర్పాటుకు ముడి పెడుతూ తేజస్వీ సూర్య విమర్శలు చేశారని విమర్శించారు. బీజేపీ ఎంపీ మాట్లాడుతుంటే.. కేంద్ర మంత్రులు కూడా ఆయన్ని నిలువరించక పోవడం బాధాకరమన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రానికి సంబంధించిన బిల్లుకు బీజేపీ నేతలు సుష్మా స్వరాజ్, వెంకయ్య నాయుడు మద్దతు ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆ విషయం అర్థం చేసుకోకుండా.. తేజస్వీ సూర్య మాట్లాడటం బాధాకరమన్నారు. తెలంగాణను విమర్శించే విధంగా తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర బీజేపీ ఎంపీలు ఖండించక పోవడం శోచనీయమని పేర్కొన్నారు. తేజస్వీ సూర్య వ్యాఖ్యలు పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అతడిపై చర్యలు తీసుకోవాలని బీజేపీలోని సీనియర్లకు స్పష్టం చేశారు. డీలిమిటేషన్ బిల్లు ఆమోదం పొందితే.. రాష్ట్రాలకు సంబంధించిన సీట్లను జనాభా ప్రాతిపదికన కేటాయిస్తారని ప్రొ. కోదండ రాం తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారమా?.. 2026 జనాభా లెక్కల ప్రకారమా? ఈ డీలిమిటేషన్ చేస్తుంది అనేది ప్రశ్నార్థకంగా మారిందన్నారు. 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేయాలని కేంద్రాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఉత్తరాది, దక్షిణాది మధ్య అసమతుల్యత, తారతమ్యాలు ఈ డీలిమిటేషన్ చూపిస్తుందన్నారు. అన్ని రాష్ట్రాలకు అర్థవంతమైన భాగస్వామ్యం ఉండాలని.. లేకంటే గొడ్డలి పోట్టు లాంటిదని ఆయన అభిప్రాయపడ్డారు. దేశ ప్రయోజనాలను మర్చిపోయి డీలిమిటేషన్ బిల్లు తీసుకురావడం బాధాకరమన్నారు. డీలిమిటేషన్, సీట్ల ప్రక్రియను తక్షణమే నిలిపి వేయాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీట్ల పెంచుకుని శాశ్వతంగా అధికారంలో ఉండాలని బీజేపీ కుట్ర చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ బలంగా ఉన్న రాష్ట్రాల్లో సీట్లు పెంచుకుని.. ఆధిపత్యాన్ని పెంచుకోవాలని చూస్తోందని ఆ పార్టీ నేతల తీరును ఎండగట్టారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బీసీ రిజర్వేషన్స్ బిల్లును కేంద్రం తొక్కి పెట్టిందని గుర్తు చేశారు. మే12వ తేదీన తెలంగాణ జన సమితి ప్లీనరీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్లీనరీ వేదికగా తమ భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి 4వ ప్లీనరీ పోస్టర్స్‌ను ప్రొ. కోదండ రాం ఆవిష్కరించారు.

## తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వ్యక్తి రేవంత్ రెడ్డి: కేంద్ర మంత్రి బండి సంజయ్

న్యూఢిల్లీ,

తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాటలను కాంగ్రెస్ నేతలు తప్పుబడుతున్నారంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. రాష్ట విభజన సమయంలో కాంగ్రెస్ తప్పిదాలతో పలువురు యువకులు ఆత్మబలిదానాలు చేసుకున్నారని ఎంపీ తేజస్వి సూర్య చెప్పారని తెలిపారు. 2009లో కాంగ్రెస్ తెలంగాణ ఏర్పాటుకు సహకరించి మళ్లీ వెన్నక్కి తగ్గారని.. దీని గురించే తేజస్వి సూర్య మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డి గతంలో సోనియాగాంధీని బలిదేవత అన్నారన్న విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అంటూ విమర్శించారు. కరీంనగర్‌లో రణభేరి కార్యక్రమానికి రేవంత్ రెడ్డి తుపాకీ పట్టుకొని వెళ్లారని కేంద్ర మంత్రి తెలిపారు. 1400 మంది బలిదానాలకు హత్యలకు కారణమైన పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. ఒక్క ఓటు, రెండు రాష్ట్రాలు అనే నినాదానికి కట్టుబడి, రాష్ట్ర విభజనకు మద్దతు ఇచ్చింది బీజేపీ అని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ కావాలని అడ్డుకుంటోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అవినీతి గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు.




## మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది : కిషన్ రెడ్డి

ఢిల్లీ : న్యూస్‌వార్ ప్రతినిధి

డీలిమిటేషన్ బిల్లుపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ దురేద్దేశంతో పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని, సౌత్, నార్త్ మధ్య యుద్ధం జరగుతుందని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఏ ఒక్క రాష్ట్రానికి అన్యాయం జరగకుండా డీలిమిటేషన్ న్యాయమా? అన్యాయమా? అనే దానిపై చర్చకు సిద్ధమా? అని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. దక్షిణాది రాష్ట్రాల సెంటిమెంట్ గుర్తించి 50 శాతం సీట్ల పెంపుపై నిర్ణయం తీసుకుందని, మహిళా రిజర్వేషన్లు వస్తే కొత్త నాయకత్వం వస్తుందని కాంగ్రెస్ భయమని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి హైబ్రిడ్ ఫార్ములా కాదని..ఎమ్ఐఎం హైబ్రిడ్ ఫార్ములా అని ఎద్దేవా చేశారు. ఎంఐఎంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని, మహిళలు రాజకీయాల్లో ఉండకూడదనేది ఎంఐఎం పాలసీ అని మండిపడ్డారు. హైదరాబాద్ లో తమ సీట్లు పోతాయని ఎంఐఎం భయమని, తెలంగాణ విభజనపై తన వ్యాఖ్యలు తప్పని లోక్ సభ సభ్యుడు తేజస్వి సూర్య ఒప్పుకున్నారని అన్నారు. మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పెంపు బిల్లును అడ్డుకుంటే.. దేశ చరిత్రలో హీనులుగా మిగిలిపోతారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## మోడీ నేతృత్వంలో మహిళా రిజర్వేషన్లు అమలు : లావు శ్రీకృష్ణదేవరాయలు



ఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

డీలిమిటేషన్ పై పలు పార్టీలు పలు సందేహాలు లేవనెత్తాయని ఎపి టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. డీలిమిటేషన్ బిల్లుకు కూడా టిడిపి మద్దతిస్తోందని అన్నారు. శుక్రవారం లోక్ సభలో3 కీలక మహిళా బిల్లుపై చర్చజరిగింది. ఈ సందర్భంగా లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడారు. లోక్ సభ స్థానాల పెంపుతో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గుతుందని, 2011 జనాభా లెక్కల ప్రకారం చేపట్టడాన్ని టిడిపి ఎందుకు వ్యతిరేకించలేదని ప్రశ్నించారు. రిజర్వేషన్ల పెంపుపై మహిళలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని, చట్టసభలో మహిళల గొంతుక పూర్తిస్థాయిలో వినిపించే అవకాశం వచ్చిందని తెలియజేశారు. దేశంలో 50శాతం ఉన్న మహిళల ఆకాంక్షలను నెరవేర్చాల్సి ఉందని, మహిళా రిజర్వేషన్ల కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో మహిళా రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయని, 131వ రాజ్యాంగ సవరణ గురించి దశాబ్దాలుగా చర్చలు జరుగుతున్నాయని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

## పరకాలలో మద్యం తాగించి బీరు సీసాతో పొడిచి... హత్య

పరకాల: వివాహేతర సంబంధానికి భర్త అడ్డుగా ఉండడంతో ప్రియుడితో కలిసి అతడిని పొడిచి దారుణంగా చంపేసిన సంఘటన హన్మకొండ జిల్లా పరకాలలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... సిఎస్ఐ కాలనీలో మడికొండ సుమన్, లావణ్య అనే దంపతులు నివసిస్తున్నారు. ఈ దంపతులు ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. సుమన్ మెకానిక్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తుండగా లావణ్య మున్సిపల్ కార్మికురాలుగా విధులు నిర్వహిస్తోంది. స్థానికంగా ఉండే ఓ వ్యక్తితో లావణ్యకు పరిచయం ఉండడంతో వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ విషయం భర్తకు తెలియడంతో గత కొన్ని రోజుల నుంచి దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ప్రియుడితో కలిసి ఉండాలంటే భర్తను అడ్డుతొలగించుకోవాలని ప్రయత్నాలు చేస్తోంది. ప్రియుడు గోవిందరావుపేటకు చెందిన వ్యక్తితో ఐదు లక్షల రూపాయలకు సుపారీ ఒప్పందం చేసుకున్నాడు.

న్యూస్ వార్ వార్తా పత్రిక

**సంపాదకీయం...**

## దక్షిణాదిలో 'పునర్విభజన' రగడ


నియోజకవర్గాల పునర్విభజన అంశం మళ్లీ తెరపైకి వచ్చి రాజకీయంగా రగడ సృష్టిస్తోంది. దీనివల్ల దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం తగ్గిపోవడమే కాక, నిధుల కేటాయింపుల్లో తేడాలు వస్తాయని దక్షిణాది రాష్ట్రాలు తీవ్ర ఆందోళన చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు చేశారు. తమ రాష్ట్రాలకు ఈ విషయంలో ఏమాత్రం హాని జరిగినా జాతీయ స్థాయిలో వివాదం చెలరేగేలా ఆందోళనలు సాగిస్తామని ప్రధాని మోడీని ఉద్దేశించి లేఖలు రాశారు. ఈమేరకు రేవంత్‌రెడ్డి మిగతా దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులకు హైబ్రిడ్ మోడల్ ప్రతిపాదిస్తూ లేఖలు రాశారు. కేవలం జనాభా లెక్కల ఆధారంగా కాకుండా అభివృద్ధి, పన్నుల వాటా, సుపరిపాలన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని, ప్రతిపాదించిన సీట్ల పెంపులో సగానికి సగం దామాషా ప్రకారం నిర్ణయించాలని, మిగతా సగం సీట్లు ఆర్థిక వృద్ధి, కేంద్రానికి రాష్ట్రాల నుంచి అందుతున్న నిధులు, జిడిపి, ఇతర అభివృద్ధి సూచికల ప్రకారం కేటాయించాలని ప్రతిపాదించారు. గత ఏడాది తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఇదే అంశంపై అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించి దక్షిణాది రాష్ట్రాలన్నీ దీనిపై ఏకాభిప్రాయంతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దక్షిణాది రాష్ట్రాలు తమ వైఖరిని స్పష్టంగా కేంద్రానికి వ్యక్తం చేస్తున్నాయి. దక్షిణాదిలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తెలంగాణ ఈ ఐదు రాష్ట్రాలు దేశం లోని మొత్తం 140 కోట్ల జనాభాలో 20 శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఆరోగ్యం, విద్య, ఆర్థిక అంశాల విషయం లోనూ దేశం లోని మిగతా ప్రాంతాల కంటే మెరుగ్గా ఉన్నాయి. జాతీయ విధానం అనుసరించి కుటుంబ నియంత్రణ పాటించడం, ఎక్కువ సంపదను సృష్టించడం వంటి ప్రగతిదాయక విధానాలను అమలు చేసినందుకు శిక్షగా ఈ పునర్విభజన వెంటాడుతోందని భవిష్యత్తులో పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గిపోనుందని విమర్శలు వస్తున్నాయి. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి రాష్ట్రానికి దాని జనాభా ఆధారంగా దాదాపు సమాన పరిమాణంలో నియోజకవర్గాలతో సీట్లను కేటాయించాలి. అలాగే నవీకరించిన జనాభా గణాంకాలను ప్రతిబింబించేలా ప్రతి జనాభా గణన తరువాత సీట్ల సంఖ్యను తిరిగి సవరించాలి. కాబట్టి దేశంలో 1951, 1961, 1971 లో ప్రతి పదేళ్లకు జరిగే జనాభా లెక్కల ఆధారంగా పార్లమెంటు సీట్ల సంఖ్యను మూడుసార్లు తిరిగి సవరించారు. అప్పటినుంచీ రాష్ట్రాలవారీగా వేర్వేరు సంతానోత్పత్తి రేట్ల కారణంగా ప్రాతినిధ్యంలో అసమతుల్యత ఏర్పడుతుందనే భయంతో అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ఈ ప్రక్రియను నిలిపివేశాయి. 1971 లో లోక్‌సభ సీట్లు సంఖ్య 494 నుంచి 543కి పెరిగింది. 1971 నుంచి దేశ జనాభా పెరుగుతున్నా ప్రతి రాష్ట్రంలో లోక్‌సభ సీట్ల సంఖ్య మాత్రం మారలేదు. అలాగే కొత్తగా ఏ సీట్లు చేర్చలేదు. 1951లో ప్రతి ఎంపి 7 లక్షల మందికి పైగా ప్రజలకు ప్రాతినిధ్యం వహించగా, నేడు ఆ సంఖ్య ప్రతి ఎంపికి సగటున 25 లక్షలకు పెరిగింది. ఈ పరిస్థితుల్లో నియోజకవర్గాల పునర్విభజన బిల్లును కేంద్రం తీసుకు వస్తోంది. లోక్‌సభ, శాసనసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ అమలు లోకి తీసుకు వచ్చేందుకు లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్యను 543 నుంచి 850 వరకు పెంచే ప్రయత్నంలో పునర్విభజన బిల్లును ఆమోదింప చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ విధంగా పెంచడంలో తప్పులేదు. కానీ తమిళనాడు, పశ్చిమబెంగాల్ అసెంబ్లీల ఎన్నికలు కొన్ని రోజుల్లో జరగనున్న సమయంలో ఇంత హడావిడిగా ఎలాంటి స్పష్టత లేకుండా ఈ బిల్లులను ఎందుకు తీసుకు వస్తున్నారని విపక్షాలు నిలదీస్తున్నాయి. మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తున్నామని ప్రచారం చేసుకుని ఎన్నికల్లో లబ్ధి పొందడానికే కాకుండా, 2029 ఎన్నికల్లో విజయం సాధించాలనే ముందుచూపుతోనే కేంద్రం లోని బిజెపి ఈ ఎత్తుగడలు పన్నుతోందని విమర్శలు వస్తున్నాయి. మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాలన్న శ్రద్ధ ఉన్నప్పుడు ప్రస్తుతం ఉన్న 543 సీట్లలోనే మహిళలకు రిజర్వేషన్ కల్పించవచ్చని విపక్షాలు చెబుతున్నాయి. 106 వ రాజ్యాంగ సవరణ బిల్లు 334ఎను కేంద్రం ప్రవేశపెట్టింది. దీని ప్రకారం జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజన పూర్తయి, 2026 తరువాత అమలు లోకి వచ్చే మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణలు తీసుకురావాలని మోడీ ప్రభుత్వం నిర్ణయించుకుంది. అయితే ఎలాంటి సవరణలు చేస్తారో చెప్పడం లేదు. దీనిపై భాగస్వామ్య, విపక్షాల ఏకాభిప్రాయాన్ని కూడా కోరడం లేదు. సమాఖ్య పరిపక్వతకు డీలిమిటేషన్ పరీక్ష అందుకని కేంద్రం చేస్తున్న ఈ ప్రయత్నాలపై విశ్వాసం



కుదరడం లేదు. ఇదంతా తమిళనాడు, పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో ఆయా ప్రభుత్వాలను దెబ్బతీయడానికి రూపొందించిన వ్యూహంగా అనుమానించవలసి వస్తోంది. అదీకాక, ఈ నెల 16, 17, 18 తేదీల్లోనే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లోనే ఈ బిల్లులను తీసుకు రావడమెందుకు? ఎన్నికల తరువాత ఈ బిల్లులను తీసుకు రావచ్చుగదా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రతి రాష్ట్రంలో లోక్‌సభ సీట్లను పెంచుతామని కేంద్రం ఎంతో సానుకూల వైఖరిని ప్రదర్శిస్తూ ప్రకటిస్తోంది. ఈ క్రమంలో 80 సీట్లున్న ఉత్తరప్రదేశ్‌లో సీట్ల సంఖ్య 120 కి, 39 సీట్లున్న తమిళనాడులో కేవలం 59 వరకు సీట్లు పెరుగుతాయని తెలుస్తోంది. ఉత్తరభారతంలో బిజెపి 238 స్థానాలకు గాను 127 స్థానాలనే గత ఎన్నికల్లో గెల్చుకుంది. దక్షిణ భారతంలో 130 స్థానాలకు 29 మాత్రమే దక్కించుకుంది. అందువల్ల నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఉత్తరాదిలో సీట్ల సంఖ్య అమాంతంగా పెరిగి దక్షిణాది అవసరం లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చని బిజెపి ఆశపడుతోంది.

# నిప్పుల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు

### రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రత
### భానుడి భగభగలతోఇంటికే పరిమితం అయిన జనం
### పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ



హైదరాబాద్,

ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కొలిమిగా మారాయి. గత నెల రోజులుగా ఆయా ప్రాంతాల్లో విభిన్న వాతావరణం చోటు చేసుకుంది. కొన్నిచోట్ల అకాల వర్షాలు, పలుచోట్ల వడగళ్ల వర్షం, చూసాం. ఇప్పుడు ఉన్నట్టుండి వడగాడ్పులు చప్పుడు వింటున్నాం. భానుడి భగభగలతో జనం మిట్ట మధ్యాహ్నం బయటకు వెళ్ళ లేక ఉన్న చోటనే ఇంట్లోనో, కార్యాలయంలోనో ఉండిపోతున్నారు. తెలంగాణలో అన్ని జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలోఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. రానున్న మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమేపి ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, ఆరెంజ్ హెచ్చరికలు జారీ







చేసిన జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఎండ వేడిమి నుండి తట్టుకోలేని పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే రోడ్లు నిర్మానుష్యంగా ఉన్నాయి. ఏప్రిల్ 19 నుంచి మే 31 వరకు ప్రత్యేక వాతావరణం చూస్తామని ఈ కారణంగా కొన్ని కఠినమైన పరిస్థితులు ఎదురవుతా యని వాతావరణ శాఖ అలర్ట్ చేసింది. వడగాలులు సాధారణ రోజుల కన్నా ఎక్కువ ప్రభావం చూపుతాయి. ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతమైన కోస్తా జిల్లాల్లో



గాలిలో తేమ శాతం తగ్గిపోవడం వల్ల వడ దెబ్బ తగిలే అవకాశం ఉంది. వేసవి ఉష్ణోగ్రతలు 35డిగ్రీల నుంచి 40 డిగ్రీల వరకు ఉన్నప్పుడు బయట ఎక్కువసేపు తిరిగే వారిలో డీహైడ్రేషన్, తలనొప్పి, తల తిరగడంవంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. ఎండల ధాటి 40-45 డిగ్రీలకు

చేరుకుంటే, ప్రమాద స్థాయి మరింతగా పెరుగుతుంది. గడచిన పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో సగటు గరిష్టఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కంటే ఎక్కువగానే నమోదవుతున్నాయి. విజయవాడ, కర్నూలు, రామగుండం, భద్రాచలం వంటి కొన్ని ప్రాంతాల్లో వేసవి సగటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45-47డిగ్రీల వరకు కూడా నమోదవుతున్నాయి. అందువల్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను తాకినప్పటి నుంచి తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించడం మంచిది. ఎల్నినో కాస్త ముందే పలుకరించినా భూమధ్య రేఖ వెంబడి పసిఫిక్ మహా సముద్రం వేడెక్కుతుంది. చివరిసరిగా ఎల్నినో పరిస్థితులు 2023లో ఏర్పడ్డాయి. ఈ ఏడాదిరుతుపవనాల సమయంలో అత్యల్ప వర్షపాతం నమోదవుతుందని వాతావరణశాఖ చెబుతోంది. ఎల్నినో ప్రభావంతో దేశంలో నీటి వనరులకు కొరత ఏర్పడుతుంది.



వడగాలు పలు ప్రభావం నుంచి బయటపడే ఆలోచన చేయాల్సి ఉంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో కనీసం ఐదుగురు వడగాల్పులకు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉష్ణోగ్రత 45 డిగ్రీల నుండి 55 డిగ్రీల వరకు అత్యధిక వేడిమి ఉంటుందనే హెచ్చరికల నేపథ్యంలో డాక్టర్లు, శాస్త్రజ్ఞులు సైతం మానవ సహిత జీవజాలాన్ని, జంతు జాలాన్ని వేడివాతావరణంలో ఎలా రక్షించుకోవాలో, సూచిస్తున్నారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు ఎవరూ బయటకు వెళ్లకూడదని వాతావరణశాఖ హెచ్చరించింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉక్కపోత అధికం గా ఉంటుందని,





న్యూస్ వార్
వార్తా పత్రిక

## చండూరులో సి పి ఆర్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం



న్యూస్ వార్ చండూర్ :

రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు ప్రజలు ఏ విధంగా ప్రాథమిక చికిత్స చేయాలని అటువంటి అంశంపై చండూరు సెంటర్లో ఎస్ఐ శివకుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాజు 108 సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. అంబులెన్స్ వచ్చేంతవరకు క్షతగాత్రులకు ఏ విధమైనటువంటి తక్షణ సహాయం అందించాలో సి పి ఆర్ ఎలా చేయాలో వివరిస్తూ ప్రజల సందేహాలకు సమాధానాలు ఇస్తూ ప్రాథమిక చికిత్స పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు ప్రయాణికులు పాల్గొన్నారు.

# న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి

## ఆర్డీఓ కు వినతి పత్రం సమర్పించిన తపస్ మండల అధ్యక్షుడు భావండ్ల వీరేశం

న్యూస్ వార్ చండూర్ :

తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యల పరిష్కారం కోసం ఈరోజు మధ్యాహ్న భోజన విరామ సమయంలో డివిజన్, మండల కేంద్రాలలో ఆర్డీఓలకు, తహశీల్దార్లకు వినతిపత్రాలను ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి కొన్ని సమస్యలు పరిష్కారించినప్పటికీ, ఇంకా ఎన్నో సమస్యలు అలాగే పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇవే కాకుండా తమ న్యాయబద్ధమైన డిమాండ్లు సైతం అమలుకు నోచుకోవడం లేదని. ఇదే



విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినప్పటికీ వారి నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రా రాకపోవడంతో ఈరోజు వివిధ స్థాయిలలో ప్రభుత్వ అధికారులకు సమర్పించటం జరిగిందని తపస్ మండల అధ్యక్షులు బావండ్ల వీరేశం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) తరపున తమ ప్రధాన డిమాండ్లైన జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచటం, రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయటంతోపాటు ఉద్యోగులందరికీ తక్షణమే హెల్త్ కార్డులను ఇవ్వాలని అలాగే సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించటంతోపాటు 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ ఇచ్చి తరువాత నియామకమైన ఉద్యోగులకు కూడ ఓపీఎస్ అమలు చేయాని డిమాండ్ చేశారు పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను కూడ విడుదల చేయాలని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు వెంటనే చేపట్టాలంటూ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని వినతి పత్రం ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో తపస్ మండల ప్రధాన కార్యదర్శి బాలస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు కిషన్ ప్రసాద్, పి ఆర్ టియూ యుటిఎఫ్ ,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు మరియు సభ్యులు వివిధ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇసుక లారీలను అడ్డుకునే హక్కులు ములుగు జిల్లా పోలీసు శాఖకు లేవు- సుర్వి రాజు గౌడ్

న్యూస్ వార్ హయత్ నగర్ :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ టీజీఎండిసి అధికారికంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో లోడైన ఇసుక లారీలు హైదరాబాద్ కు వచ్చే క్రమంలో ములుగు జిల్లా పోలీస్ శాఖ వారు లారీలను జిల్లా గుండా రానీయకుండా అడ్డుకుంటున్నారని. ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు టిజీ ఎం డి సి ఎండి భవేష్ మిశ్రాకు మరియు టీజీఎండిసి ఎండి ఎల్లయ్యకు వినతిపత్రం సమర్పించారు, ఈ సందర్భంగా అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో లోడ్ అయిన మా ఇసుక లారీలను ములుగు జిల్లాలోకి అనుమతించకుండా ఖమ్మం నుండి వెళ్లాలని చెప్పడం వలన మేము హైదరాబాద్ కు వచ్చే క్రమంలో డీజిల్ ఖర్చులతో పాటు మరియు ఇతరత్రా ఖర్చులు సుమారు 5000/- రూపాయల వరకు నష్టపోతున్నామని తమకు మిగిలే డబ్బులన్నీ ఈ ఖర్చులకే సరిపోతుండడంతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రోడ్డు పన్నులు చెల్లిస్తున్న తమ లారీలను ఆపే హక్కులు పోలీసు శాఖ వారికి లేవని,ఒకవేళ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి మా లారీలను ఆపాలని పోలీసు వారికి ఏమైనా ఆర్డర్స్ ఉంటే,అట్టి ఆర్డర్స్ మాకు చూపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి రోడ్ టాక్స్ చెల్లిస్తున్న మా లారీలకు నిషేధింపబడిన రోడ్ల గుండా మినహాయించి రాష్ట్రంలోని అన్ని రహదారులలో తిరిగే హక్కులు ఉన్నాయని,కాదూ కూడదని మా యొక్క లారీలను ములుగు జిల్లా నుండి రానీయకుండా అడ్డుపడితే లారీ యజమానులందరం కలిసి ములుగు జిల్లా ఎస్పీ ఆఫీసు ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని ఈ సందర్భంగా వారు అన్నారు, ఇసుక లారీ యజమానులందరూ మధ్యతరగతి మరియు దిగువ మధ్యతరగతి వారని వీరిలో ఓనర్ కం డ్రైవర్స్ ఉంటారు కాబట్టి ములుగు జిల్లా మంత్రి సీతక్క ఇట్టి విషయంలో జోక్యం చేసుకుని లారీ యజమానులు నష్టపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని రాజు గౌడ్ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లగ్గోని అంజయ్య గౌడ్, లగ్గోని శ్రీనివాస్ గౌడ్,కానుగు దాసు, గోధుమగడ్డ జంగారెడ్డి,అంతటి సురేష్ గౌడ్,వంటల గణేష్ యాదవ్,గుండు నవీన్ గౌడ్ మరియు ఆటోనగర్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు

# చౌటుప్పల్ లో ఎలివేటెడ్ పిల్లర్ బ్రిడ్జి, అండర్‌పాస్‌లను నిర్మించాలి - కూసుకుంట్ల

న్యూస్ వార్: చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ అభివృద్ధి మరియు వ్యాపార రంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, ప్రస్తుత ప్రణాళికలో ఉన్న ఆర్ ఇ వాల్స్ మరియు వియుపి ల స్థానంలో పిలర్లపై ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎన్ హెచ్ ఎ ఐ ప్రాంతీయ అధికారిని కలిసి హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులపై కీలక సూచనలు చేస్తూ వినతి పత్రం సమర్పించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ, పట్టణ పరిధిలో రహదారి పక్కన విస్తృతంగా నివాసాలు, వ్యాపార సంస్థలు ఉన్నాయని తెలిపారు. ఆర్ ఈ వాల్స్ వల్ల నివాస ప్రాంతాలు మరియు వ్యాపారాల మధ్య విభిన్నత ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పిలర్లపై ఎలివేటెడ్ నిర్మాణం చేస్తే పట్టణానికి అనుకూల వాతావరణం, సులభ రవాణా మరియు వ్యాపార కార్యకలాపాలకు మద్దతు లభిస్తుందని వివరించారు. ప్రత్యేకంగా బస్టాండ్ ప్రాంతంలో ప్రజల



రాకపోకలు ఎక్కువగా ఉండటాన్ని దృష్టిలో ఉంచుకొని, అక్కడ అండర్‌పాస్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఇది ప్రయాణికులకు సురక్షిత మార్గం కల్పించడమే కాకుండా ట్రాఫిక్ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, ప్రజల నుంచి కూడా ఎలివేటెడ్ కారిడార్ మరియు అండర్‌పాస్ ఏర్పాటుకు విస్తృతంగా అభ్యర్థనలు వస్తున్నాయని తెలిపారు. అందువల్ల, చౌటుప్పల్ పట్టణ అభివృద్ధిలో భాగంలో ఈ ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోవాలని జాతీయ రహదారి విస్తరణ అధికారులను కోరగా అధికారులు సానుకూలంగా స్పందించి పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వీరి వెంట మాజీ సింగిల్ విండో ఛైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ తాడూరి పరమేష్, కౌన్సిలర్లు కొయ్యడ శేఖర్ గౌడ్,ఊదరి యాదయ్య, రాజరత్నం,యాదయ్య, మాజీ సర్పంచ్ దయాకర్ చారి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఉడుగు మల్లేష్,తోర్పునూరు మల్లేష్ గౌడ్, మహిపాల్ రెడ్డి, మున్నా తదితరులు ఉన్నారు.

## చౌటుప్పల్ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని ఎలివేటెడ్ క్యారిడార్ గా మార్చండి - గంగిడి

న్యూస్ వార్ చౌటుప్పల్ :

రోడ్డు విస్తరణలో భాగంగా చౌటుప్పల్ పట్టణంలో నిర్మితమవుతున్న ఫ్లైఓవర్ నిర్మాణాన్ని ఎలివేటెడ్ క్యారిడార్ గా మార్చాలని లేదా బస్టాండ్ దగ్గర వెహికల్ అండర్ పాస్ నిర్మాణం చేయాలని భారతీయ జనతా పార్టీ మునుగోడు అసెంబ్లీ ఇన్చార్జ్ డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకులు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా రీజినల్ ఆఫీసర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు దీనికి సానుకూలంగా స్పందించిన ఆర్ వో వెహికల్ అండర్పాస్ ఏర్పాటు చేయడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించి తొందర్లో నిర్ణయం తీసుకుంటామని వారు హామీ ఇచ్చారని తెలియజేశారు.



## ఆర్డీవోకు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల వినతి పత్రం

పెన్ పహాడ్

రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆర్డీవో వేణుమాధవ్,తహసీల్దార్ రాజశేఖర్ రెడ్డిని కలిసి పీఆర్టీయూ,డిటిఎఫ్, టీపీటీఎఫ్, యూటీఎఫ్,టీజీ యూఎస్,టీయూపీఎస్ సంఘాల ఆధ్వర్యంలో కార్యాలయానికి చేరుకున్న నాయకులు తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ అధికారులకు సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేయాలని కోరారు అలాగే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,మెరుగైన హెల్త్ కార్డుల సౌకర్యం కల్పించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు ప్రభుత్వం ఈ సమస్యలను సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ టీయస్ మండల అధ్యక్షులు సంధ్యాల వినోద్ కుమార్, పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అసోసియేట్ అల్లాడి సత్యనారాయణ, డిటిఎఫ్ మండల అధ్యక్షులు బొల్లేద్దు నరేందర్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిలర్ ఆనంద్ భాస్కర్, టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, యుటిఎఫ్ మండల అధ్యక్షులు రాంజీ, టీజీ యూఎస్ మండల అధ్యక్షులు దశరథ, సక్రు, టి పి యు ఎస్ మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ధనుష్ రావు, ఉపాధ్యాయులు శైలజ, స్నేహలత, పావని, సంధ్యారాణి, రఫియా, నాగయ్య, మసూద్, భద్రారెడ్డి, జిహెచ్ఎం రెడ్యా, నాగేశ్వరరావు, శ్రీకాంత్, సైదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు...



Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,